ప్రత్యేక ఓటర్ల పోలింగ్ ప్రారంభం

ఇంటి వద్దే ఓటు వేసిన వయోవృద్ధులు, దివ్యాంగులు



జూలూరుపాడు: పడమటనర్సాపురంలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు

సుజాతనగర్: వృద్ధులు, దివ్యాంగులు తమ ఇళ్ల నుంచే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిన నేపథ్యంలో ఈ మేరకు అధికారులు మంగళవారం ఆయా గ్రామాల్లో ఇంటి వద్ద ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. మండంలోని గరీబ్‌పేట, సీతంపేట బంజర, సీతంపేట, సుజాతనగర్, రాఘవాపురం, వేపలగడ్డ గ్రామాల్లో 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్ద ఓటింగ్ చేపట్టారు. తొలిరోజు 13 వృద్ధులు, దివ్యాంగులు ఓటింగ్‌లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. కాగా ఈ ప్రక్రియను వీడియో రికార్డు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విద్యాలత, సెక్టోరియల్ అధికారులు నర్మద, శివలాల్, వెంకటలక్ష్మి, ఆర్‌ఐ కాంతారావు పాల్గొన్నారు.

టేకులపల్లి: వయో వృద్ధులు, దివ్యాంగులకు సంబంధించిన ప్రత్యేక ఓటర్ల పోలింగ్ మంగళవారం మండలంలో ప్రారంభం అయింది. టేకులపల్లి మండలంలో వృద్ధులు 29, దివ్యాంగులు 10 మొత్తం 39 మంది దరఖాస్తు చేసుకోగా వారికి ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించారు. ఎన్నికల అధికారి, సిబ్బంది, వీడియో గ్రాఫర్, ఇద్దరు పోలీసులు పోలింగ్ బాక్స్, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్స్, మెటీరియల్‌తో ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓట్లు వేయించారు. తొలిరోజు మండలంలో 17 ఓట్లు పోలయ్యాయి.

ఇల్లెందు: రెండు రోజుల పాటు వృద్ధులు, దివ్యాంగుల ఓట్లను వారి ఇళ్లకు వెళ్లి వేయించాలని నిర్ణయంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలో 53 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి కాశయ్య ప్రకటించారు. ఐదు బృందాలుగా అధికారులు.. వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి వారి ఓటును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలో 143 మంది ఉండగా తొలిరోజు 53 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల ప్రత్యేక అధికారి హరికిషోర్ పరిశీలించారు.

జూలూరుపాడు: మండలంలోని దివ్యాంగులు, వయోవృద్ధులు మంగళవారం ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటి వద్ద ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. జూలూరుపాడు మండలంలో దివ్యాంగులు 18 మంది, వయోవృద్ధులు 14 మంది మొత్తం 32 మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల పీఓలు శైలజ, మోహన్‌రావు దివ్యాంగులు, వయోవృద్ధుల ఇళ్ల వద్దకు వెళ్లి రహస్య విధానంలో వారితో ఓటు వేయించారు. 32 మందిలో జూలూరుపాడుకు చెందిన మంగముడి పున్నయ్య అనే వృద్ధుడు ఇటీవల చనిపోవడంతో మిగిలిన 31 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంసీసీ నోడల్ అధికారి కేఎస్ వెంకటేశ్వరరావు, మైక్రో అబ్జర్వర్ రాజు, సెక్టోరియల్ అధికారులు తులసీరామ్, మీనా, ఏజెంట్లు, పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇల్లెందు: ఓటు వేయించేందుకు వచ్చిన ఎన్నికల సిబ్బంది



సుజాతనగర్: ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ విద్యాలత



టేకులపల్లిలో ఓటు వేస్తున్న వృద్ధురాలు

ఇంటింటికీ 'సంక్షేమం' గెలిపిస్తుంది: ఎమ్మెల్యే వనమా





కొత్తగూడెంరూరల్: ప్రచారంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, చుంచుపల్లి: పార్టీలో చేరిన వారితో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులు

కొత్తగూడెంరూరల్: సీఎం కేసీఆర్ అందించిన ప్రతీ ఇంటికో పథకం తిరిగి నన్ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి, లాల్‌తండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీ తండా, గట్టుమళ్ల, రేగళ్ల తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందినట్లు చెప్పారు. దీనివల్ల బీఆర్‌ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నికల్లో సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పేవారిని నమ్మకూడదన్నారు. నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పాటుపడుతున్న నన్ను తప్పని సరిగా ప్రజలు మరోసారి ఆదరించి గెలిపించాలని కోరారు. ఎడవల్లి కృష్ణ, బరపాటి ప్రసాద్, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వలన ప్రజలకు ఆర్థిక ఊరట లభిస్తుందని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మంగళవారం గడప గడపకు బీఆర్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. కొత్తగూడెం బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, కొత్తగూడెంను రోల్ మోడల్‌గా తయారు చేస్తున్నారని, ఆయన అనుభవంతో భవిష్యత్‌లో మరింతా అభివృద్ధి జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందని ఇల్లు రాష్ట్రంలో లేదని ఈ సారి ఎన్నికల్లో కూడా బీఆర్‌ఎస్‌ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. దామోదర్, వనచర్ల విమల, సత్యవతి, గుమ్మడేల్లి కల్యాణి, సాహెరబేగం పాల్గొన్నారు.

పాల్వంచ: కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ప్రశాంత్ కాలనీలో తుమ్మల శివారెడ్డి సమక్షంలో వనమా, ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వచ్చే నాయకుడు కావాలా, నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలా ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో కాంపెల్లి కనకేశ్, ఎడవల్లి నవీన్‌కుమార్, చందు నాయక్, దాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఒడ్డుగూడెం, ఇందిరా కాలనీ, సీతారాంపట్నం ఏరియాల్లో వనమా మనుమరాళ్లు అలేఖ్య, హర్షిణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బత్తుల మధుచంద్, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, కనగాల నారాయణ పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు సమక్షంలో..

చుంచుపల్లి: కొత్తగూడెం నియోజకవర్గంలో చుంచుపల్లి మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ బాబూ క్యాంప్ గ్రామపంచాయతీకి చెందిన సీపీఐ సర్పంచ్ గుగులోత్ బాబూరావుతో పాటు ఎనిమిది మంది సీపీఐ వార్డు మెంబర్లు మంగళవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు పలువురు పార్టీలో చేరుతున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అన్నారు. కంచర్ల చంద్రశేఖరరావు, బాదావత్ శాంతి, కూసన వీరభద్రం, పాల్గొన్నారు.

చీరలు పంపిణీ



వృద్ధులకు చీరలు అందజేస్తున్న రాంబాబు

పాల్వంచ: పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జయశాలి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆల్ ఇండియా టూ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. పీడీ సుందర్‌రావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాంబాబు మాట్లాడుతూ.. క్రీస్తు చూపిన మార్గం అందరికీ ఆదర్శం అన్నారు. పొరుగువారిని ప్రేమించే గుణం అలవర్చుకోవాలన్నారు.

స్లిప్‌తో పాటు గుర్తింపు కార్డు ఉండాలి



కొత్తగూడెంఅర్బన్: ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారులు మార్గదర్శకాలను మంగళవారం విడుదల చేశారు. ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్‌కు వెళ్లేవారు, వారి ఓటర్ స్లిప్‌తో పాటుగా వారి ఏదైనా గుర్తింపు కార్డును కూడా వెంట తీసుకెళ్లాలని తెలిపారు. గుర్తింపు కార్డులకు సంబంధించి 12 కార్డులలో ఏదైనా ఓ కార్డును తీసుకెళ్లాలంటున్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో పాటు 1. ఆధార్ కార్డు, 2.జాబ్ కార్డు, 3.ఫొటోతో ఉన్న బ్యాంకు బుక్, 4.హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, 5. డ్రైవింగ్ లైసెన్స్, 6.పాన్‌కార్డు, 7. స్మార్ట్ కార్డు, 8. పాస్‌పోర్ట్, 9. ఫొటో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, 10. సర్వీస్ ఐడీ కార్డు, 11. అధికారిక గుర్తింపు కార్డు, 12. యూనిక్ డిజేబులిటీ కార్డులలో ఏదైనా ఒకటి చెల్లుబాటు అవుతుందని ప్రకటించారు.

క్లుప్తంగా

నేడు ఇల్లెందుకు 'ఈటల'

ఇల్లెందు: బీజేపీ ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి డి.రవీంద్ర నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇల్లెందు సభలో పాల్గొననున్నట్లు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ బలగాని గోపీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఓటర్ అవగాహన కార్యక్రమం

నవభారత్: కలెక్టర్ ప్రియాంక ఆదేశాల మేరకు రెండో విడత ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని కొత్తగూడెం సెక్యూర్ ఎన్‌జీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల జిల్లా నోడల్ అధికారి స్వర్ణలత మాట్లాడుతూ.. ఓటు హక్కు లేని వారికి రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు ఫారం 6 దరకాస్తు ద్వారా నమోదు చేసుకున్న వారికి అదనపు కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

హెచ్‌ఆర్‌సీఐ అధ్యక్షురాలిగా మాధవీలత

కొత్తగూడెంఅర్బన్: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కొత్తగూడేనికి చెందిన రెంటపల్లి మాధవీలతను మంగళవారం నియమించారు. హెచ్‌ఆర్‌సీఐ జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, రాష్ట్ర అధ్యక్షుడు బేతు తిరుమలరావులు కలిసి నియమాకం చేపట్టి, నియమాకపత్రాన్ని అందజేశారని వివరించారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేస్తానన్నారు. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతానని వివరించారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచాలి



విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న కార్తీక్

కొత్తగూడెంఅర్బన్: విద్యార్థులు ఆలోచన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, అందుకు ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ఎఫ్ పథక రాష్ట్ర పరిశీలకులు కార్తీక్ అన్నారు. తొలిమెట్టు, ప్రాథమిక విద్య అమలులో భాగంగా మంగళవారం రామవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను నోడల్ అధికారి డాక్టర్ దయాల్‌తో కలిసి సందర్శించారు. తొలుత విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి బోధన ప్రణాళికా ప్రకారం నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరగతి గదిలో ప్రతీ విద్యార్థి స్థాయిలను గుర్తించి దానిని బట్టి బోధనా విధానాలను పాటించాలన్నారు. తొలిమెట్టు ప్రధాన ఉద్దేశ్యం చదవడం, రాయడం విద్యార్థులకు వచ్చి ఉండాలని, అందుకు ప్రాథమిక స్థాయి నుంచే పునాదులు వేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ పేదలకు అండగా ఉంటుంది: కూనంనేని



సుజాతనగర్: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

సుజాతనగర్: ప్రతీ పేదోడికి సీపీఐ అండగా ఉంటుందని, పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నో రకాల ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన తనను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కొత్తగూడెం నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. పాత అంజనాపురం, కొత్త అంజనాపురం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ గిరిజనులను పట్టించుకోలేదు...

కొత్తగూడెంరూరల్: రాష్ట్రంలో కేసీఆర్‌ది కుటుంబ పాలన అని, గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పి, సమస్యలు పరిష్కర్కించటంలో విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్‌నాయక్, సీపీఐ నాయకులు గోవింద్, దళిత సంఘం నాయకులు మట్టా దయానంద్ అన్నారు. మంగళవారం స్థానిక పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలకులు గిరిజనుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. వచ్చే ఎన్నికలకు రాష్ట్రంలోని గిరిజనులు, గిరిజన సంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించామని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపించాలని కోరారు.

పార్టీ మారిన వారు పశ్చాత్తాపపడతారు: హరిప్రియ



ఇల్లెందు: నాయకులతో కలిసి విజయసంకేతం చూపిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ



బయ్యారం: ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, నాయకులు

ఇల్లెందు: బీఆర్‌ఎస్‌లో ఎదిగి పార్టీకి నమ్మకద్రోహం చేసి వెళ్లిన వారు డిసెంబర్ 3వ తేదీ తర్వాత పశ్చాత్తాప పడాల్సి వస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ అన్నారు. ఇల్లెందులోని పలు వార్డుల్లో జరిగిన ప్రచారంలో ఆమె మాట్లాడారు. తాను సైతం పార్టీ మారినా ఇల్లెందు అభివృద్ధి కోసమేనని.. కానీ కొందరు ప్యాకేజీలకు ఆశపడి పార్టీలు మారుతున్నారని తెలిపారు. రహదారులు, వంద పడకల ఆస్పత్రి మంజూరు చేయించడమేకాక ఐటీఐ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ వస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందనే విషయాన్ని ప్రజలు గుర్తించి మరోమారు తనను గెలిపించాలని హరిప్రియ కోరారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్‌తో పాటు సయ్యద్ జానీపాషా, కొక్కు నాగేశ్వరరావు, బాస శ్రీనివాసరావు, రవిశంకర్, శ్రీనివాసరెడ్డి, కోడి రాజేందర్ పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం

ఇల్లెందురూరల్/టేకులపల్లి: కొందరు నేతలు పార్టీకి దూరమైనా కార్యకర్తల బలంతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానని బానోత్ హరిప్రియ ధీమా వ్యక్తం చేశారు. ఇల్లెందు మండలంలోని కొల్లాపురంలో ఎన్నికల ప్రచారం చేసిన ఆమె నేతృత్వాన వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం హరిప్రియ మాట్లాడగా శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, దాస్యం ప్రమోద్‌కుమార్, ఘాజీ తదితరులు పాల్గొన్నారు. ఇక టేకులపల్లి మండలంలోని బిల్లుడుతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు హరిప్రియ సమక్షాన బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆతర్వాత టేకులపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో కామేపల్లి జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు పన్నినా ఇల్లెందులో హరిప్రియ ఘన విజయం ఖాయమని తెలిపారు. బొమ్మెర వరప్రసాద్, చీమల సత్యనారాయణ, అజ్మీరా గలక, లాకావత్ రవి, బోడ బాలు, దళపతి శ్రీనివాసరాజు, బానోతు రామ, బానోతు కిషన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

బయ్యారం/గార్ల: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియను గెలిపించాలని కోరుతూ జెడ్పీ చైర్‌పర్సన్ బిందు ఆధ్వర్యాన బయ్యారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. సర్పంచ్ జగన్, ఎంపీటీసీ కవిత, నాయకులు శ్రీను, వీరన్న, శివాజీ, వెంకన్న పాల్గొనగా, బయ్యారంలో నాయకులు రామచంద్రునాయక్, బాలు చౌహాన్, గణేష్, సత్యనారాయణ, భద్రయ్య మాట్లాడుతూ హరిప్రియను గెలిపించాలని కోరారు. అలాగే, గార్ల మండలంలో గంగావత్ లక్ష్మణ్ నాయక్, లింగాల ఉమేష్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ ఆధ్వర్యాన ప్రచారం చేశారు.

రానున్నది ఇందిరమ్మ రాజ్యమే: కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య



గార్ల: బుద్ధారంలో ప్రచారం చేస్తున్న కోరం కనకయ్య



ఇల్లెందు: కనకయ్య తరఫున ప్రచారంలో కాంగ్రెస్ మహిళా నాయకులు

గార్ల: రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని.. ఆ వెంటనే ప్రతీ గృహిణికి నెలకు రూ.2,500 నగదు అందిస్తామని ఇల్లెందు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య వెల్లడించారు. గార్ల మండలం బుద్ధారం, మర్రిగూడెం, గార్ల, రాంపురం, మద్దివంచ గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం చేశారు. ఈసందర్భంగా కనకయ్య మట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలపై నూతన ముఖ్యమంత్రి తొలి సంతకం చేస్తారని తెలిపారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఇల్లెందు మాజీ చైర్మన్ రావూరి వెంకట్రామయ్య, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, మండల అధ్యక్షుడు దనియాకుల రామారావుతో పాటు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, కట్టెబోయిన శ్రీనివాసరావు, గుండా వెంకట్‌రెడ్డి, కమిలి, అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీలు వెంకట్‌లాల్, సుజాత రామారావు, పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ర్యాలీ..

బయ్యారం: ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యను గెలిపించాలని కోరుతూ బయ్యారం మండలంలోని కొత్తపేట ఉమ్మడి పంచాయతీలో నాయకులు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు వడ్లమూడి సురేష్, సర్పంచ్‌లు కిరణ్, లావణ్య, నాయకులు నాగేశ్వరరావు, ప్రవీణ్, రాంబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇల్లెందులో ఇంటింటి ప్రచారం

ఇల్లెందు: ఇల్లెందు ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్యను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కోరారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని రావాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈమేరకు ఆరు గ్యారంటీలకు విశేష స్పందన వస్తోందని చెప్పారు. నాయకులు ఎస్.కే.జానీ, వారా రవి, అంకెపాక నవీన్, ఎర్ర ఈశ్వర్, శ్రీదేవి, స్వరూప, సరోజ, బేబీ, చెంచమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

ఇల్లెందు మండలంలో..

ఇల్లెందురూరల్: ఇల్లెంద మండలంలోని తిలక్‌నగర్ గ్రామపంచాయతీ పూసపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పతకాలతో కూడిన కరపత్రాలను అందిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి సైదులు, సర్పంచ్‌లు ధనసరి స్రవంతి, పూనెం కవితతో పాటు పాయం కృష్ణప్రసాద్, పూనెం సురేందర్, సత్యనారాయణ, రాజు, హరికృష్ణ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం...

జూలూరుపాడు: వైరా నియోజకవర్గ సమగ్రాభివృద్ధి జరగాలంటే ప్రజా సంఘాలు బలపరిచిన సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో సీపీఎం వైరా ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని స్థాయికి నిరుద్యోగం పెరిగిందన్నారు. డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వైరా ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నున్నా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, యాసా నరేష్, బానోత్ ఇస్రా, గడిదేవి కనకరత్నం, పద్దం సుగుణ, రెడ్డిబోయిన గోవిందు, గార్లపాటి వెంకటి, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, బానోత్ మధు, వల్లమల్ల చందర్‌రావు, పాయం శేషమ్మ, గార్లపాటి పవన్ కుమార్, సత్యనారాయణ, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లి: బీజేపీ, జనసేన అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ మద్దతు తెలపడం హర్షణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, కొత్తగూడెం జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్‌రావు అన్నారు. చుంచుపల్లిలో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాదిగల వర్గీకరణపై హామీ ఇచ్చారని తెలిపారు. దశాబ్దాలుగా మంద కృష్ణ మాదిగ వర్గీకరణ కోసం చేస్తున్న కృషి అభినందనీయమని, మోదీ చొరవతో ఈ కల త్వరలోనే నెరవేరబోతుందన్నారు. దర్శనం శ్రీనివాస్, ఎడ్లపల్లి శ్రీనివాసరావు, రాయుడు నాగేశ్వరరావు, పైడిపల్లి రవీందర్, ఏపూరి వెంకటేశ్వరరావు, దీపంగి రమణయ్య, గుర్రం నాగమణి, తిరుపతయ్య పాల్గొన్నారు.

జలగం ప్రచారం..

మాజీ ఎమ్మెల్యే, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థి జలగం వెంకట్రావు మంగళవారం మండలంలోని నందాతండా, హౌసింగ్ బోర్డు, విద్యానగర్, చుంచుపల్లి తండా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊకంటి గోపాలరావు, కోట శివశంకర్, జకరయ్య, భూక్యా రాధాకృష్ణ పాల్గొన్నారు.

బీఎస్పీ ప్రచారం...

15 ఏళ్లలో ముగ్గురు ఎమ్మెల్యేలు కొత్తగూడెంకు ప్రాతినిధ్యం వహించినా బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేకపోయారని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చుంచుపల్లి మండలంలో మంగళవారం పర్యటించారు. మాట్లాడుతూ.. ఒక్కసారి బీఎస్పీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాలోత్ వీరు నాయక్, బానోత్ బాలు, భూక్యా బాలాజీ, లీల, జయ పాల్గొన్నారు.

జూలూరుపాడు: కాంగ్రెస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి రాందాస్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. లేళ్ల వెంకటరెడ్డి, కాజా విజయరాణి, దుద్దుకూరి మధుసూదన్‌రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, గాదె నిర్మల, రోకటి సురేష్, నున్నా రంగారావు, కాజా రమేష్, లేళ్ల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాపంథా ఆధ్వర్యంలో.. 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కులాలు, మతాల మధ్య వైరుధ్యాలను సృష్టించి పబ్బం గడుపుతోందని విమర్శించారు. కార్యక్రమంలో బానోత్ ధర్మా, వై.గోపాల్‌రావు, రాయల సిద్దు, ఎం.కృష్ణయ్య, కంగాల వెంకటమ్మ, సోలం శ్రీను, వెంకటేశ్వర్లు, ఇరప రాజు, పూనెం శ్రీను, లింగాల వీరభద్రం, కల్తి శేఖర్, కంగాల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ప్రజా పోరాటాల సారధి, ఇల్లెందు సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం ఇల్లెందు డివిజన్ నాయకుడు వజ్జ సురేష్, టేకులపల్లి మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో మైక్ ప్రచారం, గ్రూప్ సమావేశాలు నిర్వహించారు. మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పట్టించుకోని అభ్యర్థులకు ఓట్లు వేయవద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడుదుల వీరన్న, పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, బిజ్జ కోటేశ్వరరావు, కుంజ రమేష్, బుగ్గ రామ్మూర్తి పాల్గొన్నారు.